# తెలంగాణ వెన్నెల వాక్కు

జాతీయ దినపత్రిక

TELANGANAVENNELA WAKKU

TGTEL/25/A0871

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక :354 | 30-06- 2026 | మంగళవారం



తెలంగాణ వెన్నెల వాక్కు విలేకరులు కావలెను

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ శరవేగంగా రాజకీయ పరిస్థితులపై వాస్తవ కథనాలు అందిస్తూ అనతి కాలంలోనే ప్రజాదరణ పొందిన తెలంగాణ వెన్నెల వాక్కు లో రాష్ట్ర వ్యాప్తంగా స్టాఫర్లు, ఆర్సీ ఇంచార్జీలు, మండల రిపోర్టర్లు కావలెను. అనుభవజ్ఞులకు ప్రాధాన్యం.. కొత్త వారికి ప్రోత్సాహం

మీరు పని చేయాలనుకుంటున్న కేంద్రాల్లో ఖాళీల వివరాల కోసం 7386173123 నంబర్‌ను సంప్రదించండి..

డి. యోగేష్ కుమార్, సీఈవో


# ప్రపంచ బియ్యం ఎగుమతి కేంద్రంగా తెలంగాణ..

## బియ్యం ఎగుమతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలపై ప్రభుత్వం కసరత్తు..



హైదరాబాద్, జూన్ 29 (తెలంగాణ వెన్నెల వాక్కు):
తెలంగాణను ప్రపంచ స్థాయి బియ్యం ఎగుమతి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నట్లు రాష్ట్ర సాగునీటి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బియ్యం ఎగుమతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే అంశాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని వెల్లడించారు. రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధరతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి గుర్తింపు తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

తెలంగాణ ప్రస్తుతం దేశంలోనే అత్యధిక నాణ్యమైన ధాన్యం ఉత్పత్తి చేసే రాష్ట్రాల్లో ఒకటిగా ఎదిగిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో బియ్యం ఉత్పత్తి ఏటా పెరుగుతున్న నేపథ్యంలో ఎగుమతులను మరింత ప్రోత్సహించడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం కల్పించే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని పేర్కొన్నారు. విలువ ఆధారిత ఉత్పత్తులకు ప్రాధాన్యం కల్పించడం ద్వారా తెలంగాణ బియ్యానికి ప్రపంచ మార్కెట్‌లో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.

2

# నేడు హైదరాబాద్ శిల్పకళా వేదికలో 'రైతు భరోసా' పంపిణీ

## సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం!



హైదరాబాద్ బ్యూరో
తెలంగాణవ్యాప్తంగా ఉన్న రైతాంగానికి పెట్టుబడి సాయం అందించే ప్రతిష్టాత్మక 'రైతు భరోసా' పథకం పంపిణీకి ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ప్రముఖ సాంస్కృతిక వేదిక అయిన శిల్పకళా వేదికలో ఈ పథకం పంపిణీ సదస్సును అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు.

నిజానికి ఈ కార్యక్రమాన్ని తొలుత ఖమ్మం జిల్లాలోని మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో భారీ బహిరంగ సభ రూపంలో 'రైతు ఆశీర్వాద సభ' పేరుతో నిర్వహించాలని ప్రభుత్వం భావించింది. అయితే రాష్ట్రంలో ప్రస్తుత వర్ష సూచనలు, వాతావరణ పరిస్థితుల కారణంగా మధిరలో జరగాల్సిన ఆ కార్యక్రమాన్ని ప్రభుత్వం తాత్కాలికంగా రద్దు చేసింది. వర్షాల వల్ల రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

మధిర సభ రద్దు కావడంతో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ శిల్పకళా వేదికకు మార్చడం జరిగింది. ఈ వేదికలోనే రైతు భరోసా పంపిణీ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి గారు ఉన్నతాధికారులను ఆదేశించారు. సీఎమ్ ఆదేశాల మేరకు అధికారులు ఇప్పటికే శిల్పకళా వేదికలో ఏర్పాట్లను వేగవంతం చేశారు. ఈ నెల 30వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఈ ప్రతిష్టాత్మక రైతు భరోసా సదస్సు అధికారికంగా ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి మరియు ఇతర ప్రముఖులు ఈ వేదికపై నుంచి లబ్ధిదారులైన రైతులకు పెట్టుబడి సాయాన్ని విడుదల చేయనున్నారు.

ఈ పంపిణీ సదస్సును కేవలం ఒక ప్రాంతానికే పరిమితం చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరికీ చేరాలనే ఉద్దేశంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని భారీగా వినియోగిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో, మండలాల్లో ఉన్న రైతులు ఆయా ప్రాంతాలలోని 'రైతు వేదికల' నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్షంగా ఈ సమావేశంలో పాల్గొనేలా

2

# రైతు ఆశీర్వాద సభ వాయిదా

## రైతు భరోసా పంపిణీ తరువాత తిరిగి నిర్వహణ

హైదరాబాద్ బ్యూరో
ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ, ప్రజా కార్యక్రమాలను మెచ్చి వరుణ దేవుడు కూడా కరుణ చూపిస్తున్నాడని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. భారీ వర్షాల కారణంగా ఈ నెల 30న మధిరలో తలపెట్టిన రైతు ఆశీర్వాద సభను వాయిదా వేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల సభా ప్రాంగణం అంతా బురదమయంగా మారిందని ఆయన చెప్పుకొచ్చారు. ఈ కారణం వల్ల రైతులకి ప్రజలకి కాంగ్రెస్ కార్యకర్తలకి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు రాకూడదన్న ఉద్దేశంతోనే సభ నిర్వహణలో మార్పులు చేసినట్లు ఆయన చెప్పుకుచ్చారు.
ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో తలపెట్టిన రైతు ఆశీర్వాద సభ ప్రాంతాన్ని సోమవారం మధ్యాహ్నం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి పరిశీలన చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లక్షలాది మంది రైతుల సమక్షంలో ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులందరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించాలని భావించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం 11 వాతావరణ పరిస్థితుల్లో ఇక్కడ సభ నిర్వహించడం అందరికీ ఇబ్బందికరంగా ఉంటుందని అన్నారు. తొలిరోజు ప్రారంభ సభగా అనుకున్న ఈ కార్యక్రమాన్ని, ఇప్పుడు రైతు భరోసా పంపిణీ పూర్తి అయిన తర్వాత మరింత ఉత్సాహంగా



'రైతు ఆశీర్వాద సభ' పేరుతో ముగింపు వేడుకగా నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వర్షాలు తగ్గిన తరువాత వాతావరణ శాఖ నివేదికలను అనుసరించి ముఖ్యమంత్రి, కేబినెట్ ఈ నిర్ణయం తీసుకుంటుందని ఆయన చెప్పారు.
సభ నిర్వహణ తేదీలపై ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికే వాతావరణ శాఖ నుంచి వారం రోజుల ముందస్తు అంచనాలను తీసుకుంటుందని ఆయన అన్నారు. జులై నెల 3, 4 తేదీల వరకు వర్షాలు ఉన్నట్లు

2

# వీబీజీ రామ్‌జీ పథకంపై జూలై 2న తుది నిర్ణయం..

## కేంద్రానికి తెలంగాణ అభ్యంతరాలు!

హైదరాబాద్ బ్యూరో
వీబీజీ రామ్‌జీ పథకానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. ఈ పథకంపై రాష్ట్ర ప్రభుత్వం తన అభ్యంతరాలను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి అధికారికంగా తెలియజేసిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న పాత విధానాన్నే కొనసాగించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోందని ఆమె స్పష్టం చేశారు. ఈ అంశంపై జూలై 2న జరగనున్న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సమగ్రంగా చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.
మంత్రి సీతక్క మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలులో రాష్ట్రాలకు ఆర్థికంగా ఇబ్బందులు కలగకుండా కేంద్ర ప్రభుత్వం సహకరించాల్సిన అవసరం ఉందన్నారు.
కేంద్రం ప్రతిపాదిస్తున్న కొత్త విధానాల వల్ల రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందుకే పాత విధానాన్నే కొనసాగించాలని తెలంగాణ ప్రభుత్వం బలంగా వాదిస్తోందని వివరించారు.
వీబీజీ రామ్‌జీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలా లేదా కొత్త విధానాన్ని అమలు చేయాలా అనే అంశంపై ప్రభుత్వం అన్ని కోణాల్లో అధ్యయనం చేస్తోందని సీతక్క తెలిపారు. గ్రామీణాభివృద్ధి, ఉపాధి, మౌలిక వసతులు, స్థానిక సంస్థల ఆర్థిక పరిస్థితులు, కేంద్ర--



రాష్ట్రాల భాగస్వామ్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాలకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆమె భరోసా ఇచ్చారు.
దేశాన్ని అభివృద్ధి చెందిన భారతంగా తీర్చిదిద్దాలనే "వికసిత్ గ్రామాలు--2047" లక్ష్యం విజయవంతం కావాలంటే రాష్ట్రాలపై పడుతున్న ఆర్థిక భారం తగ్గించడం అత్యంత అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. రాష్ట్రాలకు తగిన నిధులు, సౌకర్యాలు అందించకుండా కేవలం లక్ష్యాలను ప్రకటించడం వల్ల

2

# బాసర ట్రిపుల్ ఐటీ రెగ్యులర్ డీఎస్పీగా ఎం. వెంకటరామయ్య నియమకం

బాసర జూన్ 29 తెలంగాణ వెన్నెల వాక్కు
నిర్మల్ జిల్లాలోని ప్రముఖ విద్యాసంస్థ బాసర ట్రిపుల్ ఐటీ రెగ్యులర్ డీఎస్పీగా ఎం. వెంకటరామయ్యను ప్రభుత్వం నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా భారీ సంఖ్యలో డీఎస్పీలను బదిలీ చేస్తూ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీలలో భాగంగానే బాసర ట్రిపుల్ ఐటీ భద్రతా విభాగం డీఎస్పీగా ఎం. వెంకటరామయ్యను కేటాయించారు.

గత కొంతకాలంగా బాసర ట్రిపుల్ ఐటీకి రెగ్యులర్ డీఎస్పీ లేకపోవడంతో, భైంసా ఏఎస్పీ పత్తిపాక సాయికిరణ్ ఇంచార్జిగా అదనపు బాధ్యతలను నిర్వర్తిస్తూ వచ్చారు. ఇప్పుడు ట్రిపుల్ ఐటీకి పూర్తి స్థాయి రెగ్యులర్ డీఎస్పీని నియమించడంతో క్యాంపస్‌లో భద్రత మరింత మెరుగుపడనుందని, విద్యార్థుల సమస్యల పరిష్కారంతో పాటు శాంతిభద్రతల పర్యవేక్షణ మరింత పటిష్టంగా సాగుతుందని పలువురు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా నియమితులైన డీఎస్పీ వెంకటరామయ్య

# కేటీఆర్‌కు టైమ్ చూసి మందు వేస్తాం..

## హరీశ్ రావుకు డబుల్ మెంటలా : చిట్‌చాట్‌లో మంత్రి పొంగులేటి హాట్

హైదరాబాద్ బ్యూరో
తెలంగాణ రాజకీయాల్లో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. మీడియాతో నిర్వహించిన ప్రత్యేక చిట్‌చాట్‌లో ఆయన బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీశ్ రావులపై అత్యంత ఘాటుగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే తక్షణమే అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళ్లాలంటూ మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన సవాల్‌పై పొంగులేటి తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వం రద్దు అనడానికి హరీశ్ రావుకు ఏమైనా డబుల్ మెంటలా అని ఆయన ప్రశ్నించారు.
గత రెండున్నరేళ్లుగా రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా ప్రజలు కాంగ్రెస్‌నే గెలిపిస్తూ వస్తున్నారని, ఆ విజయాలను చూసి కూడా హరీశ్ రావు ఇలాంటి పిచ్చి వ్యాఖ్యలు ఎందుకు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇదే




క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వైఖరిని కూడా ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. కేటీఆర్‌కు పూర్తిగా పిచ్చి పట్టిందని, ఆయన ఎంత వాగినా తాము మాత్రం సరైన సమయం చూసి మందు వేస్తామని వ్యాఖ్యానించారు. గతంలో తాము

2

# అస్తిత్వ పరీక్ష!.. సొంత గడ్డపై పౌరుడు పరాయివాడేనా?

ఒక సార్వభౌమ దేశంలో పౌరసత్వం అనేది కేవలం చట్టపరమైన హోదా మాత్రమే కాదు. అది ఒక వ్యక్తికి, ఆ మాతృభూమికి మధ్య ఉండే అత్యంత పవిత్రమైన, భావోద్వేగభరితమైన పేగు బంధం. ప్రపంచంలోని ఏ విదేశీ నేలపై అడుగుపెట్టినా, చేతిలో ఉన్న గుర్తింపు పత్రాన్ని చూపించి 'నేను భారతీయుడిని' అని గర్వంగా చెప్పుకునే ఒక సాధారణ పౌరుడికి, సొంత దేశంలోనే 'నీ భారతీయతకు ఆధారం ఏమిటి?' అనే ప్రశ్న ఎదురైతే, అంతకంటే అవమానకరమైన పరిస్థితి మరొకటి ఉండదు. ప్రజాస్వామ్య రాజ్యాంగ దేశంలో పౌరసత్వం అనేది పాలకులు ప్రసాదించే వరం కాదు; అది పౌరుడి జన్మహక్కు. కానీ నేడు దేశంలో ఏర్పడిన చట్టపరమైన అయోమయాలు, స్పష్టతలేని విధానాలు పౌరుడి ఉనికినే ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. నూట నలభై ఐదు కోట్లకు పైగా జనాభా ఉన్న దేశంలో ప్రతి పౌరుడూ తన దేశభక్తిని, తన ఉనికిని నిరూపించుకోవడానికి పత్రాల కోసం తిరగాల్సి రావడం పాలనా వ్యవస్థల వైఫల్యానికి పరాకాష్ట. ఈ అనిశ్చితి కేవలం చట్టాలకు సంబంధించినది కాదు; అది ప్రతి పౌరుడి ఆత్మగౌరవాన్ని గాయపరుస్తున్న తీవ్రమైన సమస్య.

జాతీయ భద్రత, సరిహద్దుల సంరక్షణ, అక్రమ చొరబాట్ల నివారణ ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యతలే. దేశ రికార్డులను పటిష్ఠంగా నిర్వహించడాన్ని ఎవరూ తప్పుపట్టరు. అయితే ఆ ప్రక్రియ పౌరుడిలో భయాందోళనలు కలిగించేలా కాకుండా, నమ్మకాన్ని పెంచేలా సాగాలి. నేడు మనం ప్రపంచానికి డిజిటల్ పురోగతిని గొప్పగా చాటుతున్నప్పటికీ, పౌరసత్వ గుర్తింపు విషయంలో మాత్రం తీవ్రమైన అయోమయంలో ఉన్నాం. ప్రభుత్వం కోట్లాది మంది ప్రజల వేలిముద్రలు, కనుపాపల వివరాలు సేకరిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ గుర్తింపు వ్యవస్థను నడుపుతోంది. కానీ అదే సమయంలో ఆ వివరాలు పౌరసత్వానికి చట్టబద్ధమైన ధ్రువీకరణ కాదని చెప్పడం ఆశ్చర్యకరం. ఒకవైపు ప్రతి పౌరుడి సమాచారాన్ని భద్రపరుస్తున్నామని చెప్పుకుంటూ, మరోవైపు అతని భారతీయతకు స్పష్టమైన చట్టబద్ధమైన హామీ ఇవ్వలేకపోవడం పరస్పర విరుద్ధమైన వైఖరి.

కోట్లాది మంది భారతీయుల వద్ద ఉన్న ఆధార్ కార్డు కేవలం నివాస గుర్తింపేనని, అది పౌరసత్వానికి రుజువు కాదని ప్రభుత్వమే స్పష్టం చేసింది. అలాగే ఓటు హక్కును కల్పించే ఓటరు గుర్తింపు కార్డు కూడా పౌరసత్వానికి అంతిమ ఆధారం కాదని న్యాయస్థానాల వ్యాఖ్యానాలు తెలియజేశాయి. ప్రపంచ దేశాలు అంగీకరించే భారత ప్రభుత్వ ముద్ర కలిగిన పాస్‌పోర్టు కూడా ప్రయాణాలకే పరిమితమని, పౌరసత్వంపై వివాదం తలెత్తితే అది ఒక్కటే ఆధారం కాదని చట్టపరమైన వివరణలు చెబుతున్నాయి. ప్రతి సమాచారాన్నీ అనుసంధానిస్తూ పౌరుడి వివరాలన్నింటినీ భద్రపరుస్తున్న ప్రభుత్వం, ఒక వ్యక్తి భారతీయుడేనని తిరుగులేని ధ్రువీకరణ ఇచ్చే ఏకైక పత్రాన్ని రూపొందించలేకపోవడం ప్రజా విధానాల లోపానికే నిదర్శనం. ఈ అయోమయం కారణంగా సామాన్య పౌరుడు ఏ అధికారిని కలిసినా అభద్రతతో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

భారతదేశం అంటే కేవలం పట్టణాల్లో కూర్చొని పత్రాలు పరిశీలించే వారి దేశం కాదు. కోట్లాది మంది గ్రామీణ ప్రాంతాల్లో, గిరిజన తండాల్లో, చదువుకు, ఆధునిక సౌకర్యాలకు దూరంగా జీవిస్తున్నారు. తొంభైల దశకం వరకు జనన నమోదు ప్రతి చోట క్రమబద్ధంగా జరగలేదు. నిరక్షరాస్యత, వలస జీవనం, వరదలు, అగ్నిప్రమాదాలు వంటి విపత్తుల మధ్య జీవించిన నిరుపేదల వద్ద తరతరాల నాటి పత్రాలు ఎలా ఉంటాయి? అలాంటి పత్రాలు లేవనే కారణంతో వారి పౌరసత్వాన్ని ప్రశ్నించడం సామాజిక న్యాయానికి విరుద్ధం. పాత తరాల ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా చూపించాలనే నిబంధన పెడితే, ఈ దేశాన్ని తమ శ్రమతో నిర్మించిన రైతులు, కార్మికులు, నిరుపేదలు సొంత నేలపైనే పరాయివారిగా మారే ప్రమాదం ఉంది. కేవలం పత్రాల ఆధారంగానే పౌరసత్వాన్ని కొలవడం భారతదేశ సామాజిక వాస్తవాలను విస్మరించడమే అవుతుంది. పత్రాల కోసం నిరుపేదలు తమ జీవనోపాధిని వదిలి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడం మానవీయ సంక్షోభానికి దారి తీస్తుంది.

పౌరసత్వం అనేది పాలకులు ప్రజలకు ఇచ్చే రాయితీ కాదు. అది పౌరుడికీ, గణతంత్రానికీ మధ్య ఉన్న పరస్పర విశ్వాసానికి ప్రతీక. పౌరుడు చట్టాలను గౌరవిస్తూ, పన్నులు చెల్లిస్తూ తన బాధ్యతను నిర్వర్తించినప్పుడు, అతనికి సంపూర్ణ రక్షణ, గౌరవం, స్పష్టమైన గుర్తింపును కల్పించడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యత. సొంత దేశంలోనే ఒక పౌరుడు తన భారతీయతను నిరూపించుకోవడానికి అల్లాడాల్సి రావడం ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి ఏమాత్రం మేలు చేయదు. దేశం బలంగా ఉండటం అంటే సరిహద్దుల వద్ద కాపలా పెంచడం మాత్రమే కాదు; ప్రతి పౌరుడి హృదయంలో భద్రతా భావాన్ని నింపడం. రాజ్యాంగం కల్పించిన రక్షణ ప్రతి ఒక్కరికీ సమానంగా అందాలి. చట్టాలు పౌరుడికి రక్షణ కవచాలుగా నిలవాలి తప్ప, వారిని అనుమానించే సాధనాలుగా మారకూడదు.

ఇకనైనా పాలకులు పత్రాల చుట్టూ నెలకొన్న అయోమయానికి ముగింపు పలికి, ప్రతి నిజమైన భారతీయుడికి స్పష్టమైన, సరళమైన, తిరుగులేని పౌరసత్వ గుర్తింపును అందించే విధానాన్ని రూపొందించాలి. ఏ ఒక్క నిరుపేద పౌరుడు కూడా ఒక పత్రం లేకపోయిందనే కారణంతో తన సొంత దేశంలో పరాయివాడిగా మారకూడదు. పౌరుడి ఉనికిని, దేశభక్తిని నిరంతరం అనుమానించే ధోరణికి ముగింపు పలికి, అతని అస్తిత్వానికి సంపూర్ణ భరోసా కల్పించినప్పుడే ఈ దేశ సార్వభౌమత్వానికి, ప్రజాస్వామ్యానికి నిజమైన సార్థకత లభిస్తుంది. ప్రతి పౌరుడు తాను సురక్షితుడినని, ఈ దేశం తనను ఆదరిస్తుందనే విశ్వాసంతో జీవించినప్పుడే దేశం మరింత బలపడుతుంది. పాలకుల ఆలోచనా విధానంలో మార్పు వచ్చి, పౌరుల పట్ల నమ్మకాన్ని పునరుద్ధరించినప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థలకు తగిన గౌరవం దక్కుతుంది.







వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863


## లోకేశ్వరంలో విద్యుత్ షాక్ తో ఆవు మృతి

లోకేశ్వరం, జూన్ 29 (తెలంగాణ వెన్నెల వాక్కు):



లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై ఓ ఆవు మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు తోట భూమన్నకు చెందిన ఆవు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనతో రైతుకు ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లింది. స్థానిక రైతులు మాట్లాడుతూ, ఆవు మృతి చెందడం వల్ల రైతు భూమన్నకు సుమారు 60,000 నుండి 70,000 రూపాయల వరకు అపార నష్టం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవనాధారంగా ఉన్న పశువు మృతి చెందడంతో సదరు రైతు కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలిపారు. సంబంధిత అధికారులు, నూతన నాయకులు తక్షణమే స్పందించి బాధిత రైతుకు న్యాయం జరిగేలా తగిన నష్టపరిహారం అందించి

## రైతు ఆశీర్వాద సభ వాయిదా

నివేదికలు చెబుతున్నాయన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసేందుకు మరో వారం రోజుల వాతావరణ సమాచారాన్ని సేకరించాలని ఆదేశించాం. వాతావరణ పరిస్థితిని బట్టి ఈ సభను వచ్చే 6, 7 లేదా 8వ తేదీల్లో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.

ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సత్తెపల్లి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయిలతో పాటు జిల్లాలోని శాసనసభ్యులంతా సమన్వయంతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న మిగతా ఎమ్మెల్యేలు, ప్రజలు, రైతాంగ సోదరులు ఈ సభకు తరలిరావడానికి భారీ ఉత్సాహాన్ని చూపిస్తున్నారని, ప్రజలు ఊహించని రీతిలో ఈ సభ అత్యంత

## విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తత అవసరం: డాక్టర్ నాలం శశికాంత్

నిర్మల్, జూన్ 29 (తెలంగాణ వెన్నెల వాక్కు):



టీజీట్రాన్స్‌కో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యుత్ భద్రతా వారోత్సవాల (ఎలక్ట్రికల్ సేఫ్టీ వీక్) సందర్భంగా నిర్మల్ డివిజన్‌లో ఉద్యోగులకు ప్రథమ చికిత్సపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జూన్ 26 నుండి జూలై 2 వరకు సాగే ఈ ఉత్సవాల్లో భాగంగా, అత్యవసర సమయాల్లో ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమానికి నిర్మల్‌లోని స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ నాలం శశికాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విధి నిర్వహణలో ఎదురయ్యే విద్యుత్ ప్రమాదాలు, పాము కాటు, ఎండ తీవ్రత వల్ల వచ్చే వడదెబ్బ వంటి అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. బాధితులకు తక్షణమే అందించాల్సిన ప్రథమ చికిత్స విధానాలపై ఉద్యోగులకు ప్రత్యక్ష ప్రదర్శన (డెమో) ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఉద్యోగులు, సిబ్బంది ఎంతో ఆసక్తితో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. "భద్రతే ప్రథమం -- ఆపైనే పని" అనే నినాదంతో నిర్మల్ డివిజన్ వ్యాప్తంగా ఈ విద్యుత్ భద్రతా వారోత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో టీజీట్రాన్స్‌కో నిర్మల్ డివిజన్ అధికారులు, ఇంజనీర్లు,

## ఆర్మూర్‌లో డ్రైనేజీ లేక రోడ్డుపైనే మురుగు నీరు

ఆర్మూర్, జూన్ 29 (తెలంగాణ వెన్నెల వాక్కు):



ఆర్మూర్ పట్టణంలోని అన్నపూర్ణ కాలనీలోని కోటార్మూరు 6వ వార్డులో కొత్తగా నిర్మించిన ఇండ్లకు డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో మురికి నీరు నేరుగా రోడ్డుపై ప్రవహిస్తూ స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. రోడ్డుపై నిల్వ ఉండే మురికి నీటితో దుర్వాసన వ్యాపించడమే కాకుండా దోమలు, పందుల బెడద రోజురోజుకూ పెరుగుతోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకర వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు సమస్యను పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. కొత్తగా నిర్మించిన ఇళ్లకు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయకుండా నిర్మాణాలను పూర్తి చేయడం వల్ల మురికి నీరు రోడ్డుపైకి, సమీప ఖాళీ స్థలాల్లోకి చేరి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తోందని తెలిపారు. డ్రైనేజీ సౌకర్యం కల్పించకుండా ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇచ్చారనే అంశంపై అధికారులు విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి వెంటనే డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి ఆందోళన కార్యక్రమాలు

## జిల్లా మహిళా సంఘాలను మరింత ప్రోత్సహించాలి: కలెక్టర్



నిర్మల్, జూన్ 29 (తెలంగాణ వెన్నెల వాక్కు):

జిల్ల్ లోని మహిళా సంఘాలకు మరింత ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని మహిళా సంఘాలకు అందిస్తున్న రుణాల పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అర్హులైన మహిళలందరినీ స్వయం సహాయక సంఘాలలో చేర్పించి, స్త్రీ నిధి రుణాలను విస్తృతంగా అందించాలన్నారు. రుణాలను పొందిన మహిళలు స్వయం ఉపాధి రంగంలో రాణించే విధంగా తగిన శిక్షణ ఇచ్చి ప్రోత్సహించాలని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న ఉపాధి యూనిట్లను నెలకొల్పే విధంగా చర్యలు చేపట్టాలని వివరించారు. జిల్లా స్వయం సహాయక సంఘాలు గత కొద్ది సంవత్సరాలుగా రుణాల మంజూరు, తిరిగి చెల్లింపులో అద్భుత ప్రగతి సాధిస్తున్నాయని కొనియాడారు. రుణాల తిరిగి చెల్లింపు విషయంలో డిజిటల్ పద్ధతులు అవలంబించాలని, దీని ద్వారా చెల్లింపు ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని తెలిపారు. సమావేశంలో డీఆర్డీఓ విజయలక్ష్మి, ఎల్డీఎం రామ్ గోపాల్, స్త్రీనిధి ప్రాంతీయ మేనేజర్ అనంత కిషోర్, విజయ డైరీ

## ముధోల్ నియోజకవర్గానికి 16 కోట్ల 50 లక్షల రూపాయల నిధులు

.ముధోల్, జూన్ 29 (తెలంగాణ వెన్నెల వాక్కు):



ముధోల్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో 40 నూతన గోదాముల నిర్మాణానికి, సీసీ రోడ్ల కొరకు 16 కోట్ల 50 లక్షల రూపాయల భారీ నిధులు మంజూరైనట్లు ముధోల్ శాసనసభ్యుడు పవార్ రామారావు పటేల్ తెలియజేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, గత వారం రోజుల క్రితమే నియోజకవర్గంలో 35 గోదాములు, సీసీ రోడ్ల నిర్మాణానికి 27 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు నిల్వ ఇబ్బందులు కలగకుండా ఉపాధి హామీ పథకంలో గ్రామ గ్రామాన గోదాముల నిర్మాణం చేపట్టడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈరోజు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, ఈ పనులను క్షేత్రస్థాయిలో త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తన రెండున్నర సంవత్సరాల కాలంలో పెద్ద ఎత్తున సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ప్రస్తుతం మహిళా సమైక్య భవనాల నిర్మాణం, అంగన్వాడీ భవనాలు, పాఠశాలలకు ప్రహరీ గోడలు, కమ్యూనిటీ క్యాటిల్ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం

## ప్రపంచ బియ్యం ఎగుమతి కేంద్రంగా తెలంగాణ..

సాధారణ బియ్యంతో పాటు ఫోర్టిఫైడ్ రైస్, మల్టీ విటమిన్ రైస్, అధిక నాణ్యత కలిగిన ప్రత్యేక రకాల బియ్యం ఉత్పత్తి, ప్రాసెసింగ్, ఎగుమతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యతను పెంపొందిస్తే విదేశీ మార్కెట్లలో తెలంగాణ బియ్యానికి మరింత డిమాండ్ ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు.

యాసంగి సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దీంతో తెలంగాణ మిగులు బియ్యం ఉత్పత్తి రాష్ట్రంగా నిలిచిందన్నారు. ఈ ఉత్పత్తిని సమర్థవంతంగా వినియోగించేందుకు దేశీయ మార్కెట్‌తో పాటు విదేశీ మార్కెట్లపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని వెల్లడించారు.

రైస్ మిల్లర్లు, ఎగుమతిదారులు, ఆహార ప్రాసెసింగ్ సంస్థలు, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని బియ్యం ఎగుమతులకు అవసరమైన మౌలిక వసతులు, విధానపరమైన సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు. ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వ్యవసాయాన్ని లాభసాటి రంగంగా మార్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న మంత్రి, రైతులు పండించిన ధాన్యానికి విలువ జోడించి ప్రపంచ మార్కెట్‌కు చేరేలా ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటును అందిస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ బియ్యానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక బ్రాండ్ గుర్తింపు తీసుకురావడంతో పాటు రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఉత్తమ్ కుమార్

# పదేళ్లకు పైగా.. పాతుకుపోయారు!

## కునారిల్లుతున్న కేజీబీవీలు.. పర్యవేక్షణ లేని అధికారులు, అనర్థాలు జరిగినా కళ్లు తెరవని వైనం!

నిర్మల్ జూన్ 29 తెలంగాణ వెన్నెల వాక్కు




బడి మానేసిన పిల్లలకు (బాలికలకు) సకల వసతులతో కూడిన చదువును అందించేందుకు సుమారు పదమూడేళ్ల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను (కేజీబీవీ) ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గత రెండేళ్లుగా ఈ పాఠశాలలను కళాశాలలుగా (ఇంటర్మీడియట్) పెంచుతున్నారు. దీనిలో భాగంగా నిర్మల్ జిల్లా వ్యాప్తంగా కస్తూర్బా పాఠశాలలు కళాశాలలుగా మార్పు చెందాయి. అయితే, ఇంతవరకు సక్రమంగానే ఉన్న ఈ పాఠశాలల్లో పదేళ్లకు పైగా సిబ్బందికి బదిలీలు లేకపోవడంతో వారు అక్కడే పాతుకుపోయారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు చదువు చెప్పడం విస్మరించి వివాదాల నిలయాలుగా తయారు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఇక్కడే పాతుకుపోయారు.. ఇష్టారాజ్యంగా విధులు!**

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలల్లో ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది బదిలీలు లేక పదేళ్లకు పైగా దాటుతున్నట్లు తెలుస్తోంది. పదేళ్లుగా ఒకే చోట పనిచేస్తుండటంతో ప్రత్యేక అధికారులు ఆడిందే ఆట.. పాడిందే పాటగా సాగుతోంది. బోధన సిబ్బంది ఏ సమయంలో వచ్చి వెళ్తున్నారో, బోధనేతర సిబ్బందిలో వ్యాయామ ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, రాత్రి కావలివారు, డ్యూటీ టీచర్లు ఇలా అందరూ తమకు ఇష్టం వచ్చిన సమయాల్లో, అనుకూలంగా ఉన్నప్పుడు విధులకు వస్తున్నట్లు తెలుస్తోంది.

పిల్లలకు ఉదయం 9 గంటల లోపే వ్యాయామ తరగతులు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, పలు పాఠశాలల్లో ఉదయం తొమ్మిది దాటిన తర్వాతే వ్యాయామ ఉపాధ్యాయులు హాజరవుతున్నట్లు సమాచారం. కనీసం సాయంత్రమైనా పిల్లలకు ఆటలు, ఇతర పనులు నిర్వహిస్తున్నారా అంటే.. నాలుగు దాటక ముందే పాఠశాలను వదిలి వెళు_న్న సంఘటనలు అనేకం ఉన్నాయి. జిల్లాలో అక్రమ సంపాదనతో అనేక మంది ప్రత్యేక అధికారులపై అవినీతి ఆరోపణలు వచ్చినా, సంబంధిత అధికారులు వారిని కాపాడుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. దీనితో జిల్లావ్యాప్తంగా కస్తూర్బా పాఠశాలల్లో విద్యా వ్యవస్థతో పాటు చదువు ప్రమాణాలు పడిపోతూ పాఠశాలలు కునారిల్లుతున్నాయి.

**అతిథి ఉపాధ్యాయుల నియామకాల్లో భారీ అక్రమాలు**

ఉన్నత స్థాయికి పెరిగిన కళాశాలల్లో ప్రతిభతో పాటు అర్హత ఉన్న ఉపాధ్యాయులను నియమించినట్లు పేర్కొన్నప్పటికీ, అతిథి ఉపాధ్యాయుల (గెస్ట్ ఫ్యాకల్టీ) ఎంపికలో ప్రభుత్వ నిబంధనలు పాటించనట్లు తెలుస్తోంది. జిల్లాలోని కొన్ని కస్తూర్బా కళాశాలల్లో ఇంటర్మీడియట్ ఫలితాలు ఘోరంగా దెబ్బతినగా, ఉత్తీర్ణత శాతం గణనీయంగా తగ్గింది. ఈ విపత్కర సమయాల్లో ఉత్తీర్ణత సాధించని లేదా నిర్లక్ష్యంగా ఉన్న ఉపాధ్యాయురాళ్లను పక్కకు పెట్టి కొత్త వారిని తీసుకోవాలి. కానీ ఇక్కడ పాత వారినే కొనసాగిస్తున్నారు. దీనికిగాను సంబంధిత అధికారులు ఒక్కొక్కరి వద్ద భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అతిథి ఉపాధ్యాయుల నియామకానికి ప్రకటన విడుదల చేసి ఎంపిక చేపట్టాల్సి ఉన్నా, డబ్బులు ముట్టడంతో ప్రకటన లేకుండానే పని పూర్తి చేసినట్లు తెలుస్తోంది.

**అనర్థాలు జరిగినా కళ్లు తెరవని వైనం**

గతంలో జిల్లాలోని కొన్ని పాఠశాలల భవనాల పైనుంచి విద్యార్థినులు దూకి గాయపడటం, మృతి చెందడం వంటి ఘటనలు జరిగినా వాటిని సొంత కారణాలుగా మార్చి వివాదాన్ని సద్దుమణిగించారు. ఆయా అంశాలపై పూర్తిస్థాయి విచారణ నిర్వహించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఏదైనా వివాదాస్పద సంఘటన జరిగినప్పుడు సిబ్బంది 'కంటికి కనిపించే నిఘా కెమెరాలు (సీసీ కెమెరాలు) పనిచేయడం లేదు' అని సాకులు చెబుతూ వెనుక నుండి తప్పుకోవడం ఇక్కడ వాడుకగా మారింది. రాత్రి వేళల్లో కావలివారు, డ్యూటీ టీచర్, ఇతర బోధనేతర సిబ్బంది విద్యార్థులతో పాటే ఉండి

## ముధోల్ బాలికల హాస్టల్ కు నూతన భవనం మంజూరు చేయాలి


భైంసా, జూన్ 29 (తెలంగాణ వెన్నెల వాక్కు):



ముధోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ బాలికల వసతి గృహంలో నెలకొన్న దయనీయ పరిస్థితులను తక్షణమే పరిష్కరించి, నూతన శాశ్వత భవన నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేయాలని ఏఐపీఎస్‌యూ, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు సోమవారం భైంసా డివిజన్ సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐపీఎస్‌యూ జిల్లా కార్యదర్శి గడపాల్ పరమేష్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వాగ్మారే మహేందర్ మాట్లాడుతూ, పాత హాస్టల్ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో విద్యార్థినులను తాత్కాలికంగా ఒక ప్రైవేట్ 2బిహెచ్కె భవనానికి తరలించినప్పటికీ, నేటికీ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు కాకపోవడం విచారకరమన్నారు. ప్రస్తుతం 50 నుండి 70 మంది విద్యార్థినులు అత్యంత ఇరుకైన గదుల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని, మరుగుదొడ్లు, స్నానాల గదులు వంటి కనీస సౌకర్యాలు లేక విద్యార్థినుల ఆరోగ్యం, భద్రత ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త భవనం పూర్తయ్యే వరకు విద్యార్థినులను అన్ని వసతులు కలిగిన విశాలమైన భవనంలోకి తరలించాలని డిమాండ్ చేశారు. వినతిపై సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్, సమస్యను త్వరలోనే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో

## వశిష్ట విద్యాసంస్థపై కలెక్టర్ కు దళిత సంఘాల

నిర్మల్, జూన్ 29 (తెలంగాణ వెన్నెల వాక్కు):



నిర్మల్ పట్టణంలోని వశిష్ట విద్యాసంస్థపై బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు, దళిత సంఘాల నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. కలెక్టరేట్ లో కలెక్టర్ ను కలిసి వారు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బెస్ట్ అవైలబుల్ స్కూల్ కింద ఎంపిక చేసి పేద విద్యార్థులకు సీట్లు కేటాయించిన సదరు వశిష్ట పాఠశాలలో కనీస మౌలిక సౌకర్యాలు లేవని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలలో కరెంట్, తాగునీరు, ముఖ్యంగా భోజనం ఇతర వసతి సౌకర్యాలు చాలా అధ్వాన్నంగా ఉండటం వల్ల విద్యార్థులు ఆ పాఠశాలలో ఉండలేకపోతున్నారని కలెక్టర్ కు విన్నవించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే ఆ పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని లేదా విద్యార్థులను అక్కడి నుండి వేరే మంచి పాఠశాలకు మార్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకుడు రంజిత్ కుమార్,

## భారీ వర్షాలు, వరదలపై అధికారులకు కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్, జూన్ 29 (తెలంగాణ వెన్నెల వాక్కు):




భారీ వర్షాలు, వరదలు సంభవించినపుడు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల సమయంలో తీసుకోవాల్సిన అత్యవసర చర్యలపై కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో సంభవించే భారీ వర్షాలు, ఆకస్మిక వరదల నుంచి ముందస్తు జాగ్రత్తల ద్వారానే రక్షణ పొందగలుగుతామని అన్నారు. ఎన్డీఆర్ఎఫ్, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ, వైద్యారోగ్య, ఆర్ అండ్ బి శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాజెక్టుల పరివాహక ప్రాంతాలు, చెరువుల కింద ఉన్న ప్రజలకు, లోతట్టు ప్రాంతాల ప్రజలందరికీ వాతావరణ వివరాలు, నీటి మట్టపు వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. కుంగిన రోడ్లు, గుంతలు, ప్రమాదకర ప్రవాహాలు ఉండే ప్రాంతాల్లో హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రాజెక్టుల గేట్లు ఎత్తేముందు పరిసర ప్రాంతాల ప్రజలకు ముందుగా సమాచారం చేరవేయాలన్నారు. వరద ముంపు ప్రమాదం పొంచి ఉండే ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. రోడ్లు కోతకు గురైతే, విద్యుత్ అంతరాయం కలిగితే ఆ సౌకర్యాల పునరుద్ధరణకు ఆయా శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డీఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, డీఎస్పీ శ్రీనివాస్,

## పేదరికాన్ని జయించి పీహెచ్ డి సాధించిన బన్సుడే రాహుల్

(తెలంగాణ వెన్నెల వాక్కు ప్రత్యేక కథనం)

నిర్మల్, జూన్ 29:

చదువుపై పట్టుదల, నిరంతర కృషి ఉంటే ఎలాంటి క్లిష్ట పరిస్థితులనైనా అధిగమించి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఒక నిరుపేద యువకుడు నిరూపించారు. ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం మేడిగూడ గ్రామానికి చెందిన బన్సుడే రాహుల్ అత్యంత క్లిష్టమైన ఆర్థిక ఇబ్బందులను, పేదరికాన్ని అధిగమించి పొలిటికల్ సైన్స్ (రాజనీతి శాస్త్రం) విభాగంలో ప్రతిష్టాత్మక పీహెచ్డి (డాక్టరేట్) పట్టా సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన రాహుల్ తండ్రి బన్సుడే సిద్ధార్థ్ వ్యవసాయ కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించగా,



రాహుల్ చిన్నతనం నుండి ప్రభుత్వ వసతి గృహాల్లో (హాస్టళ్లలో) ఉంటూనే పట్టుదలతో చదువుకున్నారు.

**లోతైన పరిశోధనకు గుర్తింపు...**

ఆయన 2022లో పీహెచ్‌డీలో ప్రవేశం పొంది, సిక్కిం ఆల్పైన్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ సునీత్ కాశివ్ పర్యవేక్షణలో "తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన వర్గాల్లో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించడంలో విద్య మరియు మీడియా పాత్ర" అనే అంశంపై లోతైన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. తన గ్రామానికి, జిల్లాకు ఎనలేని గౌరవాన్ని తెచ్చిపెట్టిన రాహుల్, ప్రస్తుతం ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ విభాగంలో అతిథి అధ్యాపకుడిగా సేవలందిస్తున్నారు. అత్యంత పేదరికం నుండి ఎదిగి ఆయన సాధించిన ఈ అద్భుత విజయాన్ని మేడిగూడ గ్రామస్తులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు

## ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ గడువులోగా పూర్తి కావాలి

.నిర్మల్, జూన్ 29 (తెలంగాణ వెన్నెల వాక్కు):




రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సంబంధించిన ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఎస్ఐఆర్ ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బూత్ లెవెల్ అధికారులు (బీఎల్‌వోలు) తప్పనిసరిగా ప్రతి ఇంటికీ వెళ్లి ఫాంలు అందజేయాలని ఆదేశించారు. బీఎల్‌వోలు మాత్రమే ఫాంలు పంపిణీ చేయాలని, ఈ అధికారం ఏ ఇతర వ్యక్తులకు లేదని స్పష్టం చేశారు. విధుల్లో ఉన్న బీఎల్‌వోలు తప్పనిసరిగా ఐడీ కార్డులు ధరించాలన్నారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై సందేహాలు నివృత్తి చేయడానికి హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్ల నుంచి తప్పనిసరిగా ఎన్యుమరేషన్ ఫాంలను తిరిగి పూర్తి వివరాలతో సేకరించాలని తెలిపారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ స్థానిక అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో ఫాంల పంపిణీ ప్రక్రియను మరింత వేగంగా చేపట్టాలన్నారు. ఈ వీసీలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ దేవీదాస్, అధికారులు పాల్గొన్నారు.

## భైంసాకు చెందిన షేక్ సోహెబ్ హత్య కేసు ఛేదించిన పోలీసులు

నిర్మల్, జూన్ 29 (తెలంగాణ వెన్నెల వాక్కు):




నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నమోదైన సంచలన హత్య కేసును పోలీసులు వేగవంతమైన, శాస్త్రీయ దర్యాప్తు ద్వారా ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి నేరానికి సంబంధించిన కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే, భైంసా పట్టణానికి చెందిన షేక్ సోహెబ్ (19) గతంలో నిందితుడు అనగందుల సాగర్ వద్ద రూ. 2,000 అప్పుగా తీసుకోవడం జరిగింది. ఈ అప్పుతో పాటు చేతి గడియారం (వాచ్) విషయంలో ఇద్దరి మధ్య కొంతకాలంగా విభేదాలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో అనగందుల సాగర్, గుండెన విజయ్ కలిసి షేక్ సోహెబ్‌పై కర్ర, బీరు సీసాతో అత్యంత ఘోరంగా దాడి చేయగా, అతను తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం నేరాన్ని దాచిపెట్టే ఉద్దేశంతో మృతదేహాన్ని సమీపంలోని ఒక బావిలో పడవేశారు. మృతుడి తల్లి సాకేర బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, ప్రత్యేక బృందాల ద్వారా దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, భౌతిక సాక్ష్యాల ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి నేరానికి ఉపయోగించిన కర్ర, బీరు సీసా, ఒక మోటార్ సైకిల్, ఇద్దరు నిందితుల మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, నిర్మల్ టౌన్ ఇన్స్పెక్టర్ సమ్మయ్య, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ డాక్టర్ జీ జానకి షర్మిల ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## బాసర జ్ఞాన సరస్వతి ఆలయ రోజువారీ ఆదాయం 9 లక్షలు

బాసర, జూన్ 29 (తెలంగాణ వెన్నెల వాక్కు):



నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ రోజువారీ ఆదాయ వివరాలను ఆలయ అధికారులు సోమవారం అధికారికంగా వెల్లడించారు. ఆలయంలో భక్తులు జరిపించిన వివిధ రకాల ప్రత్యేక పూజలైన రుద్రాభిషేకం, అష్టోత్తర కుంకుమార్చన, ప్రత్యేక అక్షరాభ్యాసం, సాధారణ అక్షరాభ్యాసం, శీఘ్రదర్శనం టికెట్లు, లడ్డు ప్రసాదాలు, పులిహోర విక్రయాలు తదితర అన్ని రకాల దర్శన, సేవా కార్యక్రమాల ద్వారా ఆలయానికి కేవలం ఒక్కరోజులోనే మొత్తం 9,62,050 (తొమ్మిది లక్షల అరవై రెండు వేల యాభై) రూపాయల భారీ ఆదాయం సమకూరినట్లు ఆలయ

# నేటితో ముగియనున్న ప్రభుత్వం గడువు

## రాయితీ నిలిచిపోతే పరిస్థితి



నిర్మల్ జూన్ 29 తెలంగాణ వెన్నెల వాక్కు

తెలంగాణవ్యాప్తంగా వంటగ్యాస్ వినియోగదారుల వేలిముద్రల ధృవీకరణ (ఈ-కేవైసీ) పూర్తి కావడానికి ప్రభుత్వం విధించిన గడువు నేటితో ముగియనుంది. ఈ నేపథ్యంలో, ఇంకా ధృవీకరణ పూర్తి చేసుకోని లక్షలాది మంది వినియోగదారులలో ప్రభుత్వం గడువు పెంచుతుందా లేదా ఒకవేళ పెంచకపోతే రాయితీ సొమ్ము నిలిచిపోయి పరిస్థితి ఏంటవుతుంది అనే ఆందోళన మొదలైంది.

**గడువు పెంపుపై సందిగ్ధత**

గత ఏడాది కాలంగా ఈ వేలిముద్రల ధృవీకరణ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతున్నప్పటికీ, చాలా మంది వినియోగదారులు దీనిని పూర్తి చేయకపోవడంతో ఈసారి పౌరసరఫరాల శాఖ ఆఖరి గడువు విధిస్తూ కఠిన నిర్ణయం తీసుకుంది. అక్రమ అనుసంధానాలను అడ్డుకోవడానికి, అర్హులైన వారికే లబ్ధి చేకూర్చడానికి ఈ సాంకేతిక ధృవీకరణను తప్పనిసరి చేశారు. ప్రస్తుతానికైతే గడువు పెంపుపై ప్రభుత్వం నుండి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ప్రభుత్వం దీనిని ఆఖరి గడువుగా ప్రకటించినందున, ఎలాంటి ముందస్తు ఊహాగానాలకు తావివ్వకుండా నేటి లోగా ధృవీకరణ ముగించుకోవడం సురక్షితం.

**రాయితీ నిలిచిపోతే పరిస్థితి ఏంటి?**ఒకవేళ గడువులోగా ఈ ధృవీకరణ పూర్తి చేయకపోతే, ప్రభుత్వం అందించే గ్యాస్ రాయితీ సొమ్ము పూర్తిగా నిలిచిపోతుంది. దీనివల్ల వినియోగదారులు గ్యాస్ సిలిండర్ మార్కెట్ ధరను పూర్తిగా భరించాల్సి వస్తుంది, ఇది సామాన్యుల ఆర్థిక బడ్జెట్‌పై అదనపు భారం కానుంది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ ఉచిత గ్యాస్ పథకం కింద కనెక్షన్లు పొందిన నశీబంవప్త్రశీశ్రీ౦ం (పేద కుటుంబాలు) ఏడాదికి ఒకసారి విధిగా ఈ బయోమెట్రిక్ పూర్తి చేయాల్సి ఉంటుంది, లేదంటే వారి రాయితీలు నిలిచిపోతాయని అధికారులు స్పష్టం చేశారు.

**సిలిండర్ నమోదులపై అధికారుల ఆదేశాలు**

అయినప్పటికీ, ధృవీకరణ పెండింగ్‌లో ఉందనే నెపంతో వినియోగదారుల సిలిండర్ సరఫరాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపకూడదని పౌరసరఫరాల శాఖ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కొత్త సిలిండర్ నమోదును (బుకింగ్‌ను) నిరాకరిస్తే సదరు గ్యాస్ విక్రయ సంస్థలపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అధికారులు తీవ్రంగా హెచ్చరించారు.

**ధృవీకరణ పూర్తి చేయడానికి సులువైన మార్గాలు**

వినియోగదారులు గ్యాస్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పౌరసరఫరాల శాఖ నాలుగు సులువైన మార్గాలను అందుబాటులో ఉంచింది. వినియోగదారులు ఎక్కడికీ వెళ్లకుండానే నేరుగా సంబంధిత సంస్థల అధికారిక మొబైల్ అప్లికేషన్లను డౌన్‌లోడ్ చేసుకుని, ఇంట్లోనే ముఖ గుర్తింపు విధానం ద్వారా సులభంగా ధృవీకరణ పూర్తి చేయవచ్చు. అలాగే గ్యాస్ సిలిండర్ ఇంటికి తెచ్చే సమయంలో సిబ్బంది వద్ద ఉండే పరికరాల ద్వారా కూడా అక్కడికక్కడే ఈ ప్రక్రియను ఉచితంగా పూర్తి చేసుకోవచ్చు. వీటితో పాటు నేరుగా స్థానిక గ్యాస్ విక్రయ కేంద్రానికి వెళ్లి అక్కడ అందుబాటులో ఉన్న యంత్రాల ద్వారా ధృవీకరణ పూర్తి చేసుకోవడానికి అవకాశం ఉంది. రాయితీ నష్టపోకుండా ఉండేందుకు గ్యాస్ వినియోగదారులు నేటి లోగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు,

# నూతన డీఎస్పీ శ్రీనివాస్ కు సన్మానం

నిర్మల్, జూన్ 29 (తెలంగాణ వెన్నెల వాక్కు):
నిర్మల్ నూతన సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా (డీఎస్పీ) బాధ్యతలు స్వీకరించిన పి శ్రీనివాస్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పాకాల రామచందర్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా డీఎస్పీ కార్యాలయంలో ఆయనను కలిసి మొక్కను అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో నూతన డీఎస్పీ విజయవంతంగా విధులను నిర్వర్తించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా మాజీ సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దశరథ రాజేశ్వర్, అడెల్లి మాజీ సర్పంచ్ రాజు, దాసరి రాజేశ్వర్ పాల్గొన్నారు.




# హాస్టల్ కార్మికుల 14 నెలల వేతనాలు విడుదల




నిర్మల్, జూన్ 29 (తెలంగాణ వెన్నెల వాక్కు):
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలోని పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో అవుట్‌సోర్సింగ్, యాక్టివిటీ విధానంలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేష్ మాట్లాడుతూ, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో పనిచేస్తున్న వంట కార్మికులు, నైట్ వాచ్మెన్, డే వాచ్మెన్, శానిటేషన్ వర్కర్లకు గత 14 నెలలుగా జీతాలు రాకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థులకు పరిశుభ్రత, భోజనం, భద్రత కల్పించే అత్యంత కీలకమైన పనులు వీరు చేస్తున్నప్పటికీ వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. వంట కార్మికులకు జీఓ 49 ప్రకారం వేతనాలు నిర్ణయించినా అది అమలు కావడం లేదన్నారు. పెండింగ్ లో ఉన్న 14 నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని, జీఓ 60 ప్రకారం పూర్తి వేతనాలు అమలు చేయాలని, అర్హులైన ఉద్యోగుల పేర్లను ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్ లో నమోదు చేయాలని, ఉద్యోగ భద్రతతో పాటు ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న, జిల్లా నాయకులు గిల్లి రాకేష్, హెచ్ సునీల్, లలిత, శాంత, బి లక్ష్మి, రాజవ్వ, రాధా, వరలక్ష్మి, సంధ్య, సంతోషి, నయనతార

# ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలి: కలెక్టర్



నిర్మల్, జూన్ 29 (తెలంగాణ వెన్నెల వాక్కు):
ప్రజల నుండి ప్రజావాణి ద్వారా అందే ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యతతో వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన వివిధ ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే సానుకూలంగా స్పందించాలని సూచించారు. ముఖ్యంగా మండలాల వారీగా దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు పరస్పరం సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి పెద్ద ఎత్తున దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్‌లో ఎంసీపీఐయూ తెలంగాణ రాష్ట్ర ఏకీకరణ సభ



నిర్మల్, జూన్ 29 (తెలంగాణ వెన్నెల వాక్కు):
వరంగల్ జిల్లాలోని అల్పాహారం ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించిన ఎంసీపీఐయూ తెలంగాణ రాష్ట్ర ఏకీకరణ మహాసభకు నిర్మల్ జిల్లా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ మహాసభల సందర్భంగా జాతీయ కార్యదర్శి మద్ది కాయల అశోక్ ను నిర్మల్ జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్, భూక్య సురేందర్ కలిసి ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర, జాతీయ నాయకత్వం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ప్రజా సమస్యలు, రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలు, అవినీతి వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ముమ్మరంగా చర్చించారు. ప్రజా వ్యతిరేక విధానాలపై, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రంలో అధికార పార్టీపై రాబోయే రోజుల్లో పోరాటాలను మరింత ఉధృతం చేయాలని ఈ మహాసభలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి గాధాగోని రవి, జాతీయ నాయకులు ఉపేందర్ రెడ్డి, జాతీయ కార్యదర్శి మద్ది కాయల అశోక్ తో పాటు వివిధ జిల్లాల ముఖ్య నాయకులు

# విపత్తు నిర్వహణపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: ఎస్పీ



నిర్మల్, జూన్ 29 (తెలంగాణ వెన్నెల వాక్కు):
రాబోయే వర్షాకాలంలో వరదల నివారణ, సహాయక చర్యలపై ముందస్తు సన్నద్ధతకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ జీ జానకి షర్మిల ఐపీఎస్ పిలుపునిచ్చారు. నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధ్యక్షతన నిర్వహించిన వరదల నివారణ, విపత్తు నిర్వహణపై ముందస్తు సన్నద్ధత సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. సమావేశంలో గత సంవత్సరాల్లో జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా ఏర్పడిన పరిస్థితులు, వాగులు, వంకలు పొంగిపొర్లిన ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో ఎదురైన ఇబ్బందులు, రహదారులు దెబ్బతిన్న ప్రాంతాలపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో అన్ని శాఖలు పనిచేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు పోలీసు శాఖ వద్ద డ్రాగన్ లైట్లు, రెస్క్యూ ఆపరేషన్ పోల్స్, లైఫ్ బాయ్‌లు, రెస్క్యూ రోప్స్, మెగాఫోన్లు, సెర్చ్ లైట్లు తదితర రక్షణ సామగ్రిని సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే డయల్-100 లేదా సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని

# గ్రీవెన్స్ డే లో బాధితుల నుండి వినతులు స్వీకరించిన



నిర్మల్, జూన్ 29 (తెలంగాణ వెన్నెల వాక్కు):
జిల్లాలోని ప్రజల నుండి అందిన ప్రతి ఫిర్యాదుకు చట్టబద్ధంగా, పారదర్శకంగా త్వరితగతిన పరిష్కారం అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ డాక్టర్ జీ జానకి షర్మిల ఐపీఎస్ స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే (ప్రజా ఫిర్యాదుల దినోత్సవం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బాధితుల నుండి నేరుగా వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ దూర ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలను ఓర్పుతో ఆలకించిన ఎస్పీ, ప్రతి ఫిర్యాదును సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్ ద్వారా వెంటనే సమీక్షించి, చట్టపరంగా అవసరమైన తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ శాఖపై ప్రజలకు మరింత విశ్వాసం పెంపొందించే లక్ష్యంతో గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయకుండా నమోదు చేసి, క్షేత్రస్థాయిలో పారదర్శక విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రీవెన్స్ డే లో స్వీకరించిన ప్రతి వినతిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార పురోగతిని తానే నిరంతరం పర్యవేక్షిస్తున్నానని

OWNED AND EDITED BY VENKAGARI BHUMIAIAH, H. NO. 1-2, NEW LOLAM VILLAGE, DILWALPUR MANDAL, NIRMAL, TELANGANA-504306, PUBLISHED BY YOGESH KUMAR D, H. NO. 3-167, DILAWARPUR VILLAGE & MANDAL, NIRMAL, TELANGANA-504306, PRINTER MOHAMMAD ABDUL RAHEMAN PRINTED AT MMI PRINTING PRESS 1-227/A, HIGHWAY ROAD, KONDAPALLE REBBANA, KONARAM BHEEM, ASIFABAD, MANCHERIAL, TELANGANA-504292, PUBLISHED AT H. NO. 1-2, NEW LOLAM VILLAGE, DILAWARPUR MANDAL, NIRMAL, TELANGANA-504306, EDITOR: BDT VENKAGARI BHUMIAIAH, PRGI REGISTRATION NUMBER TG-TEL/25/A0871, CELL: 9848568953, MAIL ID: telanganavennelawakku@gmail.com